జూబ్లీహిల్స్

షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

జూబ్లీహిల్స్, న్యూస్‌టుడే: షేక్‌పేట డివిజన్‌కు చెందిన అయిదుగురు లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మంగళవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ లబ్ధిదారులకు అందించారు. జూబ్లీహిల్స్‌లోని తన కార్యాలయంలో లబ్ధిదారులకు ఆయా చెక్కులను ఎమ్మెల్యే స్థానిక తెరాస నాయకులతో కలిసి పంపిణీ చేశారు.

ధనుర్మాస పూజల్లో పాల్గొన్న సీఎం సతీమణి

పూజల్లో పాల్గొన్న శోభ, చిత్రంలో ఎమ్మెల్యే గోపీనాథ్

శ్రీనగర్ కాలనీ, న్యూస్‌టుడే: శ్రీనగర్ కాలనీలోని వేంకటేశ్వస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న ధనుర్మాస పూజల్లో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సతీమణి శోభ మంగళవారం పాల్గొన్నారు. వేకువజామున 5 గంటల ప్రాంతంలో ఆలయానికి విచ్చేసిన శోభ సుప్రభాతసేవతో పాటు తిరుప్పావైలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేశారు. ఆమెతో పాటు ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి, ఈఓ రామాంజనేయులు ఉన్నారు.

పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

షేక్‌పేట, న్యూస్‌టుడే: దంత సంరక్షణకు ప్రాధాన్యమివ్వాలని, రోజూ రెండుసార్లు పళ్లు శుభ్రం చేసుకోవాలని.. తతద్వారా పంటి సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చని షేక్‌పేట అంకుర డెంటల్ క్లినిక్ వైద్యులు డా.రెహానా, డా.శ్వేత సూచించారు. షేక్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. 450 మందిలో 120 మంది వరకు విద్యార్థుల్లో పళ్లల్లో దంత సమస్యలను గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నార్సీ, సీఏఏ, ఎన్పీఆర్‌లకు వ్యతిరేకంగా 9న సభ

మాట్లాడుతున్న ప్రొ.పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు

భైరతాబాద్: ఎన్నార్సీ, సీఏఏ, ఎన్పీఆర్‌లకు వ్యతిరేకంగా సేవ్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9న బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సభకు మేధావులు, విద్యార్థులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కమిటీ ప్రతినిధి ప్రొ.పి.ఎల్.విశ్వేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ప్రజల లెక్కింపు జరుగుతోందంటే వారి సామాజిక పరిస్థితి, చదువు ఉందా, ఇల్లు ఉందా అనే కోణాల్లో ఉండాలి తప్ప.. కులం, మతం అనే అంశాల అవసరమేమిటని ప్రశ్నించారు. తెలంగాణ పేరెంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సర్దాన్‌ఖాన్, సేవ్ ఇండియా కమిటీ ప్రతినిధులు ఆర్.గంగాధర్, ప్రొ.అన్వర్‌ఖాన్, సయ్యద్ ముస్తఫా ఖాన్, సనావుల్లా పాల్గొన్నారు.

తీగ బంధం.. చోరీలకు బంధనం

శ్రీనగర్ కాలనీ ప్రధాన రహదారిలో ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపడుతున్నారు. ఓ చోట మ్యాన్‌హోల్ పైకప్పు సామగ్రి చోరీకి గురికాకుండా ఇలా తీగలతో సమీపంలోని బస్టాప్ బల్లకు ఇలా కట్టారు.
– న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

ప్రమాదానికి అడ్డు'అట్ట'

యూసుఫ్‌గూడ ప్రాంతంలోని ఓ పాఠశాల ప్రధాన ద్వారం వద్ద వీధి దీపాలకు సంబంధించిన ఫ్యూజ్ బాక్సు తీగలు ప్రమాదకరంగా మారడంతో పాఠశాల నిర్వాహకులు ఇలా అట్టలు, ప్లాస్టర్‌తో రక్షణ ఏర్పాటు చేశారు.

–న్యూస్‌టుడే, యూసుఫ్‌గూడ

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

దైనందిని ఆవిష్కరిస్తున్న సీఎండీ రఘుమారెడ్డి తదితరులు

భైరతాబాద్, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ సంస్థల పురోగతికి ప్రతి ఉద్యోగి కట్టుబడి పని చేయాలని టీఎస్ ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి సూచించారు. తెలంగాణ విద్యుత్తు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర డైరీ, కాలమానిని ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రాత్రి మింట్ కాంపౌండ్‌లో నిర్వహించారు. ఎస్పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు, డైరెక్టర్లు స్వామిరెడ్డి, మదన్ మోహన్‌రెడ్డి, రాములు, టీఎస్ రెడ్కో వైస్ ఛైర్మన్, ఎండీ జానయ్య తదితరులతో కలిసి రఘుమారెడ్డి ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షులు శ్యామ్ మనోహర్, సెక్రటరీ జనరల్ మేడి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

సోమాజిగూడ, న్యూస్‌టుడే: విద్యుత్తు సవరణ బిల్లును, ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా నేడు (బుధవారం) చేపడుతున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ అండ్ ఇంజినీర్స్ ప్రతినిధులు రత్నాకర్‌రావు, సదానంద్ పిలుపునిచ్చారు. మంగళవారం సోమాజిగూడలోని విద్యుత్తు ఇంజినీర్స్ భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని టీఎస్ఎస్‌పీడీసీఎల్, ఎన్‌పీడీసీఎల్, ఉత్పత్తి కేంద్రాలు, ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నేడు (బుధవారం) ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రేటర్ పరిధిలోని ఉద్యోగులంతా మింట్ కాంపౌండ్‌లోని ఎస్పీడీసీఎల్ కార్యాలయానికి చేరుకోవాలని సూచించారు.

యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ సదస్సు 10న

☛ నూతన వ్యాపార ఆలోచనలకు ఆహ్వానం

ఈనాడు డిజిటల్, హైదరాబాద్: వ్యాపార ఆలోచనలు ఉండి ఆర్థిక స్థోమత లేక వెనకడుగు వేస్తున్న యువతకు యంగ్ ఎంటర్‌ప్రెన్యూర్ సదస్సు (వైఈఎస్) ఆహ్వానం పలుకుతోంది. యువత అభివృద్ధి, కార్యకలాపాల కేంద్రం (సీవైడీఏ), నిర్మాణ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 10న జూబ్లీహిల్స్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో వైఈఎస్ సదస్సు ఏర్పాటు చేసినట్లు నిర్మాణ్ సంస్థ ప్రాజెక్టు మేనేజరు మౌలానా మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వ్యాపార ఆలోచనతో సదస్సుకు వచ్చిన అభ్యర్థులను పరిశీలించి, వారిని పుణెలో ఫిబ్రవరి 5 నుంచి 8 తేదీ వరకు జరిగే జాతీయ సదస్సుకు పంపుతామని తెలిపారు. అందులో ప్రతిభ కనబరిచినవారికి వ్యాపారం కోసం ఆర్థిక సాయం అందించడంతోపాటు బ్యాంకుల నుంచి రుణాలు సులభంగా పొందడం, వ్యాపార మెలకువలపై నిపుణులతో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9492884888 నంబరులో సంప్రదించాలన్నారు.

సృజనకు దక్కిన పురస్కారమిది

- 'ఆ' సినిమాకు విజువల్ ఎఫెక్ట్స్‌లో జాతీయ అవార్డు సంతోషకరం
- సృష్టి క్రియేటివ్ స్టూడియో నిర్వాహకుల వెల్లడి

పురస్కారంతో సృష్టి క్రియేటివ్ స్టూడియో ఎండీ రమేష్ కోనేరు

ఈనాడు, హైదరాబాద్: ప్రేక్షకుల మనసు గెలుచుకుని వారి ఆదరాభిమానాలు పొందడం సంతృప్తిగా ఉంటుందని సృష్టి క్రియేటివ్ స్టూడియో మేనేజింగ్ డైరెక్టర్ రమేష్ కోనేరు అన్నారు. అంతర్జాతీయ స్థాయి గ్రాఫిక్స్‌ను రూపొందించడంలో తెలుగు సినిమా ముందంజలో ఉందని పేర్కొన్నారు. సినీ నటుడు నానీ నిర్మాణ సారథ్యంలో వచ్చిన 'ఆ' సినిమాకు విజువల్ ఎఫెక్ట్ విభాగంలో 66వ జాతీయ చలనచిత్ర పురస్కారం దక్కిందన్నారు. గతయేడాది డిసెంబరులో దిల్లీలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా 'ఆ' సినిమాకు పనిచేసిన సృష్టి క్రియేటివ్ స్టూడియో నిర్వాహకులు మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. సంస్థ ఎండీ రమేష్ కోనేరు మాట్లాడుతూ 2013లో ప్రారంభించిన సంస్థ ఎన్నో విజయవంతమైన సినిమాలకు పనిచేసిందన్నారు. సృజనాత్మక రంగంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించి జాతీయస్థాయి పురస్కారానికి ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని ప్రయోగాలు చేస్తామని స్పష్టం చేశారు. 'కార్తికేయ' సినిమాలో గ్రాఫిక్స్ ద్వారా తాము సృష్టించిన పాము రూపం చూసి సెన్సార్ సభ్యులు అది నిజమైన పాముగా భావించారన్నారు. బాహుబలి, గోపాల-గోపాల, సవ్యసాచి, 'ఆ' వంటి సృజనాత్మక చిత్రాలకు పనిచేసినట్లు వివరించారు. కార్యక్రమంలో క్రియేటివ్ బృందం సభ్యులు ఈశ్వర్ జబ్బా, పృథ్వి పాల్గొన్నారు.

బయోడీజిల్ సేకరణపై అవగాహన కార్యక్రమం 10న

నారాయణగూడ, న్యూస్‌టుడే: వాడిన వంట నూనె నుంచి తయారైన బయో డీజిల్ సేకరణపై ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జనవరి 10న ఉదయం 10 గంటలకు నగరంలోని తాజ్ బంజారా హోటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె.ఎం.నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తిగలవారు sray@hpcl.inకు ఈ-మెయిల్ ద్వారా తమ దరఖాస్తులు పంపించాలని కోరారు.

Needs Response
MONDAY TO FRIDAY
CLASSIFIEDS
Automotive, To-Let, Beautycare, Computers, Borewell, Oldage Home, Photography, Videography, Bakery, Exhibitions, Healthcare, Insurance, Hostels, Home needs, Driving School, Repairs, Music, Electricians, Hotels, Kennels

SAREES
శ్రీకంచి ధనలక్ష్మి సిల్క్స్ మీ పాత కంచిపట్టు, గద్వాల్, బెనారస్, వెంకటగిరి ప్యూర్ జరీ చీరలు 500/- 20,000/-లకు మీఇంటి వద్దనే కోనబడును ✆ 9700565722

HOME TUTIONS
Brilliant (Home Tutions) I-XII, SSC, CBSE, ICSE,/ NEET/ IIT, B.Tech/ B.sc/ B.com, M.S office Spoken English, Welcome Tutors ✆9912077162.

FOOD & RESTAURANT
Millet Biscuits Rs.15/- Wheat Biscuits with Ashwagandha Rs.10/- Newly launched Harika Brand. Contact No: 9704011244.

MOSQUITO SCREENS
Fiber Glass Mesh (Saint Goban) Detachable, Aluminium Powder Coated, Mesh Doors, Windows. Cont: 8328647852/ 9849057513

PEST CONTROL
Sri PNS White Ant's & Woodborer Tremt., with Bayer Chemical NO smell Cockroach Gel. 5 Yrs. Guarentee. ✆ 9246505724/ 9440484154.
OMKSR Pest Control White Ants, Wood Borars Treatment Guarantee only Kitchen Cockroaches Spray Gel: 499/- ✆ 9550446581, 9666566081.
పయనీర్ పెస్ట్ కంట్రోల్. IN చెదలు బొద్దింకలు దోమలు, నల్లులు తక్కువ ఖర్చుతో నివారణ 20 సం॥ల Exp ప్రభుత్వ గుర్తింపు గల సంస్థ సంప్రదించండి: 9393949481/ 82
Reddorkiins Pest Hi-Care: కాక్రోచ్‌జెల్ రూ.499/- చెదలు, ఫర్నీచర్ పౌడర్‌లాంటి, నల్లులు, బల్లులు, చీమలు, ఎలుకలు, తేనెటీగలు, దోమలు. ✆ 9989956152

OLD AGE HOME
Susheel Foundation Oldage Home & Home Care. Homely Atmosphere, Personal / Medical Care. Veg. Food @ Madinaguda, Miyapur ✆ 9030008981 / 9030217194

డాక్టర్లతో ప్రీమెడిసిన్ ఫోకస్ శ్రీసాయి అమృత ఓల్డేజ్‌హోం & రిహాబిలిటేషన్ సెంటర్. వృద్ధులకు, ఆర్థో, ఫిజియో, సైకో, బ్రైన్‌స్ట్రోక్ వారికి 24 గం॥ కేర్. తార్నాక, హబ్సిగూడ. ✆: 9949362765
రామకృష్ణ హోంకేర్ సర్వీస్: వృద్ధులకు, పేషెంట్లకు, బేబీకేర్, ఇంటివనికి, వంటపనికి అనుభవంగల ఆయా, అటెండర్లను మీ ఇంటికి పంపగలం ✆ 9515106630/ 9652866300

TOURS & TRAVELS
18/2, 5/3 శ్రీలంక రామాయణయాత్ర 39999/- 25/4 ముక్తినాథ్ 19999/-, 25/5, 5/6 చార్‌ధాం 21999/-, 5/7 అమర్‌నాథ్ 21999/-, 10 టి॥ బుకింగ్ పై గోల్డ్ కాయిన్ ఫ్రీ. 9849747093.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Needs Response
Monday to Friday
"తక్కువ సమయంలో ఎక్కువ మందికి మీ సమాచారం చేర్చే విశ్వసనీయ వేదిక"
మీ ఇల్లు / ఫ్లాటు / భవనము అద్దెకు ఇవ్వాలనుకుంటున్నారా
అందుకు చక్కని వేగవంతమైన పరిష్కారం
నియోజకవర్గ పేజీలలో 5 లైన్ల ప్రకటన
బ్లాక్ & వైట్ రూ. 250/-, కలర్ రూ. 275/-
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
✆ 9000766047 ✆ 9908016959